"వన్యప్రాణుల పరిరక్షణ మనందరి బాధ్యత"




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

టిజిఓ జిల్లా అధ్యక్షులుగా కొంగర వెంకటేశ్వరరావు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 281 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 07 అక్టోబర్ 2025


# హైకోర్టులో తేల్చుకోండి



## బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ కొట్టివేత

**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట**

**హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా విచారించలేం**

**సుప్రీం ధర్మాసనం స్పష్టీకరణ**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట లభించింది. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్థ దవే, అభిషేక్ సింఘ్వీ, ఏడీఎన్ రావు సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆర్టికల్ 32 కింద పిటిషన్ ఎందుకు ఫైల్ చేశారని పిటిషనర్ తరపు న్యాయవాదిని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. హైకోర్టు స్టే ఇవ్వనందున సుప్రీంకోర్టుకు వచ్చామని పిటిషనర్ పేర్కొన్నారు.

మిగతాది 2లో...

## తీర్పు శుభ పరిణామం

**42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం**
**ఢిల్లీలో మీడియాతో మంత్రులు భట్టి, పొన్నం**



# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

## న్యాయవాది వేషంలో వచ్చి వస్తువు విసిరేందుకు ప్రయత్నించిన వ్యక్తి




సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై దాడికి విఫలయత్నం

వెంటనే అడ్డుకుని బయటకు తీసుకెళ్లిన భద్రతా సిబ్బంది

ఘటనను తీవ్రంగా ఖండించిన ప్రధాని మోదీ

సంయమనం పాటించిన సీజేఐని ప్రశంసించిన ప్రధాని

దుశ్చర్యపై సుప్రీంకోర్టు న్యాయవాదుల సంఘం తీవ్ర ఆగ్రహం

# మావోయిస్టు పార్టీలో కలకలం

## : పొలిట్ బ్యూరోకు అగ్రనేత మల్లోజుల రాజీనామా



**ఉద్యమాన్ని కాపాడలేకపోయినందుకు క్షమాపణలు**

**అనవసర త్యాగాలకు ముగింపు పలకాలని సూచన**

**పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై విమర్శలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టు పార్టీలో పెను ప్రకంపనలు రేగాయి. ఆ పార్టీ అగ్రనేత, పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేశారు. సాయుధ పోరాటాన్ని విరమించాలని క్యాడర్‌కు పిలుపునిస్తూ ఆయన రాసిన లేఖ ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొన్ని అనివార్య కారణాల వల్ల, ఈ పదవిలో కొనసాగే అర్హత తనకు లేదని భావించి పార్టీని వీడుతున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

మిగతా2లో...

# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

## హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎలి లిల్లీ అంగీకారం

**రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ నిర్ణయం**

**సిఎం రేవంత్‌తో పరిశ్రమ ప్రతినిధుల భేటీ**

**హైదరాబాద్,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో పరిశ్రమలు పెట్టేవారికి ప్రభుత్వం అన్ని రకాలుగా మద్దతిస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అమెరికాకు చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ ఎలి లిల్లీ ప్రతినిధులు సీఎంతో భేటీ అయ్యారు. ఈ భేటీకి ఆ సంస్థ అధ్యక్షుడు ప్యాట్రిన్ జాన్సన్, లిల్లీ ఇండియా అధ్యక్షుడు విన్సెలో టుకర్, మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ తదితరులు హాజరయ్యారు. హైదరాబాద్‌లో పరిశ్రమ ఏర్పాటుకు ఎల్లీ ముందుకొచ్చింది. మిగతాది 2లో...



# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

**వైద్య శాస్త్రంలో ముగ్గురిని వరించిన నోబెల్ బహుమతి**

**మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి ప్రతిష్ఠాత్మక పురస్కారం**

**ఈ నెల 13 వరకు కొనసాగనున్న నోబెల్ బహుమతులు**




**న్యూఢిల్లీ,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు గాను ప్రముఖ శాస్త్రవేత్తలు మేరీ ఇ.బ్రున్‌కో, ఫ్రెడ్ రామ్స్‌డెల్, షిమన్ సకాగుచీకి అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం లభించింది. మిగతా2లో...

# మీ బకాయిలు మేం చెల్లిస్తున్నాం

**మీరు పనులు వదిలి వెళితే మేం చేస్తున్నాం -శరవేగంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం**

**హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మిస్టర్ హరీష్ రావు.. మీలాగా మాటలు కాదు, చేతల ప్రభుత్వం మాది అని విమర్శించారు. విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నాం అని, శంకుస్థాపన స్థాయిలో వదిలి వెళ్లిపోయిన హాస్పిటల్స్ ఈ 21 నెలల్లో వేగంగా నిర్మిస్తున్నాం అని అన్నారు. మీ ప్రభుత్వం 40 వేల కోట్ల బకాయి పెట్టిపోతే.. తాము చెల్లిస్తున్నాంఅని మండిపడ్డారు. నిత్యం మా ఆర్ అండ్ బీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నాను అని

మిగతాది 2లో...



# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...

**జూబ్లీహిల్స్ సహా పలు రాష్ట్రాల్లోని ఉపఎన్నికలకు షెడ్యూల్ విడుదల**

**13న ఉపఎన్నిక నోటిఫికేషన్, 21 వరకు నామినేషన్**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,92,669 ఓటర్లు**




# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ... కటింగ్ మాస్టర్

**: రేవంత్‌పై హరీశ్ రావు సెటైర్లు**

**కేసీఆర్ పనులకు రిబ్బన్లు కట్ చేయడమే రేవంత్ పని అని ఎద్దేవా**



**హైదరాబాద్,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాదని, ఆయనో 'కటింగ్ మాస్టర్' అని ఘాటుగా మిగతా 2లో...

# రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన జస్టిస్ వి.గోపాల గౌడ

**వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం**

**గోపాలగౌడ తీర్పులు చారిత్రాత్మకం**

**చింతామణిలో గౌడ పుస్తకావిష్కరణలో పవన్ కల్యాణ్**



**బెంగళూరు,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని మిగతాది 2లో...

# సీజేఐపై బూటుతో దాడికి యత్నం..

**న్యూఢిల్లీ,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు.




వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ జస్టిస్ గవాయ్ ప్రదర్శించిన సంయమనాన్ని ప్రశంసించారు. ఇది న్యాయ విలువల పట్ల ఆయనకున్న నిబద్ధతను తెలియజేస్తోందని అభినందించారు. మరోవైపు, ఈ దుశ్చర్యను సుప్రీంకోర్టు అడ్వొకేట్స్-ఆన్-రికార్డ్ అసోసియేషన్ (స్కోరా) ఏకగ్రీవ తీర్మానంతో ఖండించింది. న్యాయవాద వృత్తికే అవమానకరమైన ఈ చర్య, న్యాయస్థానం గౌరవాన్ని దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.

# పరిశ్రమలు పెట్టే వారికి అన్ని రకాల మద్దతు

(మొదటి పేజి తరువాయి)

రూ.9 వేల కోట్లతో ఎ÷-లాంటు, క్వాలిటీ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థను సీఎం అభినందించారు. ఫార్మా పాలసీని ప్రభుత్వం మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని.. అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తామని వెల్లడించారు. ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో స్కిల్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తున్నామని.. ఫార్మాకు సంబంధించిన ప్రముఖులు ఆ యూనివర్శిటీ బోర్డు మెంబర్స్‌గా ఉన్నారని సీఎం వివరించారు. తెలంగాణ మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలిలిల్లీ కంపెనీ దేశంలోనే మొదటి సారిగా తమ మాన్యుఫాక్షరింగ్ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ యూనిట్ ఏర్పాటుకు ఒక బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.9000 కోట్లు భారీ పెట్టుబడులకు కంపెనీ ముందుకొచ్చింది. దీంతో ఎలిలిల్లీ కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా తమ ఔషధాల సరఫరా సామర్థ్యాన్ని విస్తరించనుంది. సోమవారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలిలిల్లీ కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. సీఎంతో పాటు ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఎలిలిల్లీ సంస్థ ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్, లిల్లీ ఇండియా ప్రెసిడెంట్ విన్సెలో టుకర్, ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. చర్చల అనంతరం ఎలిలిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ



పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో అధునాతన తయారీ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే మాన్యుఫాక్షరింగ్, క్వాలిటీ హబ్ తమకు అత్యంత కీలకమైందని కంపెనీ ప్రకటించింది. ఇక్కడి నుంచే దేశంలో ఉన్న ఎలిలిల్లీ కాంట్రాక్ మాన్యుఫాక్షరింగ్ నెట్వర్క్ సాంకేతిక పర్యవేక్షణ, నాణ్యత నియంత్రణ, అధునాతన సాంకేతిక సామర్థ్యాలను అందించనుంది. కొత్త హబ్ ఏర్పాటుతో మన రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో పని చేస్తున్న వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలు చేపట్టనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అమెరికాకు చెందిన ఎలిలిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. మేక్ ఇన్ ఇండియా లక్ష్యానికి అనుగుణంగా దేశంలో తొలిసారిగా ఏర్పాటు చేస్తున్న ఈ అధునాతన యూనిట్ తెలంగాణను అత్యాధునిక ఆరోగ్య పెట్టుబడుల గమ్యస్థానంగా నిలబెట్టనుంది. ప్రధానంగా డయాబెటిస్, ఓబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది.

ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలిలిల్లీ కంపెనీ కార్యకలాపాలు ఉన్నాయి. హైదరాబాద్ లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలోనే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్‌ను ప్రారంభించింది. విస్తరణలో భాగంగా ఎల్ లిల్లీ కంపెనీ బారీ పెట్టుబడులకు ముందుకు రావటం ఆనందంగా ఉందని, తెలంగాణకు ఇదొక గర్వ కారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణపై నమ్మకం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను అభినందించారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మ హబ్గా పేరొందిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరా గాంధీ హైదరాబాద్‌కు ఐడీపీఎల్ తీసుకు వచ్చినప్పటి నుంచి ఫార్మా రంగం విస్తరించిందని అన్నారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో 40 వాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు.

# హైకోర్టులో తేల్చుకోండి

(మొదటి పేజి తరువాయి)

హైకోర్టు స్టే ఇవ్వకుంటే సుప్రీంకోర్టుకు వచ్చేస్తారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. అనంతరం పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం కొట్టివేసిందివసంది. దీంతో బీసీల రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ రిలీఫ్ లభించింది. అంతేగాకుండా బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ని విచారించడానికి నిరాకరించింది సుప్రీంకోర్టు. తెలంగాణ హైకోర్టులో ఇదే అంశంపై రెండు పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాదులు తెలిపారు. హైకోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నందున... విచారణకు స్వీకరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆర్టికల్ 32 కింద దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఎలా జోక్యం చేసుకుంటుందని ప్రశ్నించింది ధర్మాసనం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, జీవో నెంబర్- 9ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో వంగ గోపాల్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై న్యాయస్థానంలో సోమవారం విచారణ జరిగింది. ఈ విచారణకు స్వయంగా తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. వీరు సీనియర్ న్యాయవాదులతో ఆదివారం నుంచి మంతనాలు జరిపారు. ప్రభుత్వ వాదనలను గట్టిగా వినిపించాలని కోరారు. దీంతో ఇక ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లేందుకు దాదాపుగా మార్గం సుగమమయ్యిందని భావిస్తున్నారు.


## తీర్పు శుభ పరిణామం

సుప్రీం కోర్టు తీర్పు శుభ పరిణామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఆపాలని సుప్రీంకోర్టులో వేసిన కేసును న్యాయస్థానం కొట్టి వేయడాన్ని స్వాగతిస్తున్నాం.. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే విషయంలో అన్ని రకాలుగా పోరాటాలు చేసి సాధిస్తాం.. ఇప్పటికే ప్రభుత్వం 3 చట్టాలు, ఒక ఆర్డినెన్స్ ఒక జీవో ఇచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేసింది.. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం.. 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరితో ఉన్నాం.. ఈ రిజర్వేషన్ల కోసం జీవో కూడా విడుదల చేశాం.. మా నిర్ణయానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. సుప్రీం తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ రిజర్వేషన్ల కల్పన కోసం అభిషేక్ మనుసింఘ్వి వాదనలు గట్టిగా వినిపించారన్నారు. అంతకు ముందు మాట్లాడుతూ...బీసీ రిజర్వేషన్ల కల్పనకు సుప్రీంకోర్టు అంగీకరిస్తుందని తమకు నమ్మకం ఉందని చెప్పారు. ఇందిరా సహానీ కేసు తీర్పు ఆధారంగా తెలంగాణలో రిజర్వేషన్లు కల్పించవచ్చన్నారు. సిపెక్ సర్వే ద్వారా సమగ్రమైన జన గణన వివరాల ఆధారంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని వెల్లడించారు. రిజర్వేషన్ల కల్పన కోసం హైకోర్టు, సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం వాదనలు వినిపిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. కాగా.. బీసీ రిజర్వేషన్‌పై సుప్రీం కోర్టులో జరిగే వాదనలు సందర్భంగా తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి కోర్టుకు హాజరయ్యారు. సుప్రీం తీర్పును మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. తెలంగాణ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఇంటికి ఇంటికి సర్వే నిర్వహించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడిన జస్టిస్ వి.గోపాల గౌడ

(మొదటి పేజి తరువాయి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ 75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి అభిమానులు, ప్రజలు భారీగా తరలివచ్చారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు. పవన్ మాట్లాడుతూ...పదవిలో



ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పు కొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశర చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని.. ఎన్నో కీలక కేసుల్లో ఆయన ఇచ్చిన తీర్పులు చరిత్రాత్మకమని గుర్తుచేశారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడేవారి పక్షాన నిలిచారని.. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడినా అడ్డుకున్నారని తెలిపారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో జస్టిస్ గోపాల గౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని.. 2019లో తాను ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారని గుర్తు చేసుకున్నారు.

# రోగనిరోధక వ్యవస్థపై పరిశోధనలకు నోబెల్

(మొదటి పేజి తరువాయి)

వైద్య విభాగంతో ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనలు ఈ నెల 13వ తేదీ వరకు కొనసాగుతాయి. మానవ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ తన సొంత అవయవాలపై దాడి చేయకుండా ఎలా నిరోధించబడుతుందనే రహస్యాన్ని ఛేదించినందుకు గాను వీరికి ఈ పురస్కారం లభించింది. వీరి పరిశోధనలు పెరిఫెరల్ ఇమ్యూన్ టాలరెన్స్ అనే విధానంపై దృష్టి సారించాయి. దీని ద్వారా నియంత్రిత టీ కణాలుగా పేర్కొనబడే ప్రత్యేక రోగనిరోధక కణాలు ఆటోఇమ్యూన్ వ్యాధుల నుంచి శరీరాన్ని రక్షించే సంరక్షకులుగా ఎలా పనిచేస్తాయో వారు తమ పరిశోధనలు గుర్తించారు.

# మావోయిస్టు పార్టీలోకలకలం

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు పార్టీ క్యాడర్‌ను ఉద్దేశించి ఆయన ఓ లేఖ విడుదల చేశారు. పార్టీ ఇప్పటివరకు అనుసరించిన పంథా పూర్తిగా తప్పని, దీనివల్ల ఉద్యమం తీవ్రంగా నష్టపోయిందని అంగీకరించారు. ఉద్యమాన్ని ఓటమి పాలుకాకుండా కాపాడలేకపోయినందుకు తాను క్షమాపణలు కోరుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జరిగిన తప్పుల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం ఒక టీకా లాంటిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయుధాలు వీడాలనే నిర్ణయంపై పార్టీలో అంతర్గతంగా చర్చ జరిగిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని సూచించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి జీవించి ఉన్నప్పుడే ఈ అంశంపై చర్చ జరిగిందని గుర్తుచేశారు. ఈ విషయంలో పార్టీ అధికార ప్రతినిధి జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రస్తుత ఫాసిస్టు పరిస్థితుల్లో సాయుధ పోరాటం ద్వారా లక్ష్యాన్ని చేరుకోలేమని స్పష్టం చేశారు. అనవసర త్యాగాలకు ఇకనైనా ముగింపు పలికి, పార్టీ క్యాడర్‌ను కాపాడుకోవాలని ఆయన హితవు పలికారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకోవాలని క్యాడర్‌కు ఆయన సూచించారు.

# నవంబర్ 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక...


**న్యూఢిల్లీ,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు జరగనుంది. తెలంగాణతో సహా వివిధ రాష్ట్రాల్లోని 8 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది. ఈ నెల 13న ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేస్తారు. నామినేషన్ దాఖలుకు ఈ నెల 21 వరకు గడువు ఉంది. నామినేషన్ల పరిశీలన ఈ నెల 22న చేపట్టనుండగా, నామినేషన్ల ఉపసంహరణ గడువు అక్టోబర్ 24. నవంబర్ 11న పోలింగ్, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. తెలంగాణతో పాటు జమ్ము కశ్మీర్, ఒడిశా, ఝార?ండ్, మిజోరాం, పంజాబ్, రాజస్థాన్ లో కూడా ఉప ఎన్నికలు జరగనున్నాయి. అన్ని రాష్ట్రాల్లోని ఉప ఎన్నికలు, ఫలితాలు ఒకే రోజు వెలువడనున్నాయి. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 3,92,669 మంది ఓటర్లు ఉన్నారు.

# రేవంత్ చీఫ్ మినిస్టర్ కాదు ...
# కటింగ్ మాస్టర్

(మొదటి పేజి తరువాయి)

విమర్శించారు. జేబులో ఎప్పుడూ కత్తెర పెట్టుకుని తిరుగుతూ, కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్లు కత్తిరించడమే పనిగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఒకవేళ రిబ్బన్లు కత్తిరించకపోతే, కేసీఆర్ అమలు చేసిన పథకాలను కత్తిరించడమే రేవంత్ పని అని వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని పదేపదే చెబుతున్న సీఎం రేవంత్, అదే ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచి హైదరాబాద్ నగరానికి నీటిని ఎలా తరలిస్తున్నారని హరీశ్ సూటిగా ప్రశ్నించారు. "కేసీఆర్ చెమటోడ్చి నిర్మించిన ప్రాజెక్టు కాళేశ్వరం. మరి మల్లన్నసాగర్‌ను మీ నాన్న కట్టారని నీళ్లు తీసుకెళుతున్నారా?" అంటూ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని చెప్పినా ప్రజలు ఇక నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికొదిలేసిందని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పించడంలో విఫలమైందని విమర్శించారు. కొత్తగా పింఛన్లు ఇవ్వకపోగా, ఉన్న రెండు లక్షల పింఛన్లను తొలగించారని ఆరోపించారు. కల్యాణలక్ష్మి పథకం కింద 8 లక్షల తులాల బంగారం లబ్ధిదారులకు బాకీ పడ్డారని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదని, ఎన్నికల ముందు రజినీకాంత్‌లా కనిపించిన రేవంత్, అధికారంలోకి వచ్చాక 'గజినీకాంత్'లా హామీలను మర్చిపోయారని సెటైర్లు వేశారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వమని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీలపైనా హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. "వడ్లకు ఒక నీతి, గోధుమలకు మరో నీతా?" అని కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఉందా? అని సవాల్ విసిరారు. రాష్ట్రంలో తమ పార్టీ కార్యకర్తలపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తే, వాటన్నింటినీ పింక్ బుక్కులో రాసిపెట్టుకుంటున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని జిల్లాల్లోనూ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మీ బకాయిలు మేం చెల్లిస్తున్నాం



(మొదటి పేజి తరువాయి)

రేయింబవళ్లు పనులు వేగంగా జరుగుతున్నాయని కోమటిరెడ్డి చెప్పకొచ్చారు. 'సనత్ నగర్ టిమ్స్ అక్టోబర్ 31కి ప్రారంభిస్తామని ఇప్పటికే చెప్పాం. అల్వాల్ హాస్పిటల్ వద్ద 1000 మంది ఒకే షిఫ్టులో పని చేస్తున్నారు. వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తాం. ఎల్బీనగర్ వచ్చే జూన్ నాటికి అందుబాటులోకి తెస్తాం. నిమ్స్ హాస్పిటల్ 2 వేల కోట్లతో నిర్మిస్తున్నాం, వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తాం. వరంగల్ హాస్పిటల్ ఈ ఏడాది డిసెంబర్ నాటికి అందుబాటులోకి తెస్తాం. ఎలక్షన్స్ వచ్చాయి కాబట్టి రాజకీయం కోసం పొలిటికల్ విజిట్స్ చేశారు. ప్రజల మేలు కోసం మేము చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం' అని హరీష్ రావును ఉద్దేశించి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నూతన భవనంను మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. 'సుమారు 8 కోట్ల వ్యయంతో కార్పోరేట్ స్థాయి హంగులతో ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాల నిర్మించాం. త్వరలో డిజిటల్ క్లాస్‌తో పాటు ఏసీ రూంలు ఏర్పాటు చేయనున్నాం. ఈ పాఠశాల తెలుగు రాష్ట్రాల్లో| కెల్లా బెస్ట్ మోడల్ స్కూల్‌గా నిలవనుంది. విద్యకు మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు, మా క్యాబినెట్ అంతా కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించాలని నిర్ణయించాం. 20 వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో ఈ అధునాతన రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్మిస్తున్నాం. నల్గొండలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ స్లాబ్ లెవల్ వరకు వచ్చింది. ఎర్రమంజిల్ ప్రభుత్వ పాఠశాలను ఇంత చక్కగా నిర్మించేందుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, జిల్లా కలెక్టర్ హరి చందన, ఆర్ అండ్ బీ అధికారులు, నిర్మాణ సంస్థకు నా శుభాకాంక్షలు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు నా శుభాశీస్సులు' అని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

# "వన్యప్రాణుల పరిరక్షణ మనందరి బాధ్యత"

**- ఎఫ్ఆర్ఓ రవికిరణ్**

**- లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్**







**నర్సంపేట,అక్టోబర్ 06(పీసీడబ్ల్యూ న్యూస్):** వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ నర్సంపేట రేంజ్ మరియు లీడ్ ఫౌండేషన్ సంయుక్తంగా పాకాలలో నిర్వహించిన వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీల బహుమతి ప్రదానోత్సవానికి నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి కిరణ్, లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్వో రవి కిరణ్ మాట్లాడుతూ వన్యప్రాణుల మనుగడ పర్యావరణ సమతుల్యత మీదనే ఆధారపడి ఉందని, జీవ వైవిధ్యాన్ని కాపాడడానికి ప్రతి ఒక్కరు బాధ్యతతో కృషి చేయాలని, జీవ వైవిధ్యానికి ఆలవాలమైనటువంటి అడవులను, వన్యప్రాణులను సంరక్షించుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులు,యువత పర్యావరణానికి సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి కృషి చేయాలని అన్నారు.లీడ్ పౌండేషన్ వ్యవస్థాపకులు రవికుమార్, శోభారాణి మాట్లాడుతూ కొందరు వ్యక్తుల స్వార్థం వల్ల అన్ని జీవరాశులకు ప్రమాదం ఏర్పడిందని, ప్రజలలో పర్యావరణ స్పృహను కల్పించడం కోసం మరింతగా కృషి చేయాల్సి ఉందని అన్నారు. మానవ కార్యకలాపాలు ఏ జీవికి అపకారం కలగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. పర్యావరణ నైతికత కలిగి ఉండాలని, ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని కోరారు.ఈ పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్థాయిలో స్పందన లభించిందని ఎఫ్ ఆర్ఓ రవి కిరణ్, రవికుమార్ లు తెలిపారు.చిత్రలేఖనం పోటీలో యువన్, ఈశ్వర్ నాయక్, సాయి వైష్ణవి, నిత్య నూతన, శ్రీనిత మరియు తేజస్వి వ్యాసర వచన పోటీలో హబీబున్నీసా, స్నితిక, అంజలి, శృతి మేఘన, శివ సాయి తదితరులు విజేతలుగా నిలిచారు. వీరిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ధర్మ, అటవీశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు రవీందర్, మహేష్, రాజు, రవి, వంశీ, రాధ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయవాదిని కఠినంగా శిక్షించాలి

**బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్**



**ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై చెప్పు విసరడానికి ప్రయత్నించిన న్యాయవాదిని అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని, అతని న్యాయవాద సభ్యత్వాన్ని శాస్వితంగా రద్దు చేయాలని బి.ఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ డిమాండ్ చేశారు. బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశంలో లింగాల రవికుమార్ మాట్లాడుతూ... భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్ ని అవమానించడం క్షమించరాని నేరమని, ఇలాంటి వ్యక్తి దేశద్రోహితో సమానమని, అతనిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లింగాల రవికుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై అన్ని కోర్టులలో న్యాయవాదులు, బార్ అసోసియేషన్లు నిరసన కార్యక్రమాలు చేపట్టాలని లింగాల రవికుమార్ కోరారు.

# దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బాదం ప్రవీణ్

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్







**మల్లంపల్లి మండల ప్రతినిధి అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు మండలం రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఉపాధ్యక్షులు అక్కల రఘోతం, మహిపాల్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు.తరువాత గ్రామస్థులు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మరియు సంఘ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు భక్తులు భారీగా పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. భక్తి శ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.

# టిజిఓ జిల్లా అధ్యక్షులుగా కొంగర వెంకటేశ్వరరావు



**కొంగర వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన టీజీవో జిల్లా కార్యదర్శి, ఎలక్షన్ ఆఫీసర్ మోదుగు వేలాద్రి**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టిజిఓ) జిల్లా అధ్యక్షులుగా కొంగర వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం టీజీవో భవనం నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం (ఈసీ)సాయంత్రం ఏడు గంటలకు జరిగింది. టిజిఓ కార్యదర్శి మోదుగు వేలాద్రి (ఎలక్షన్ ఆఫీసర్) అధ్యక్షులుగా వ్యవహరించడం జరిగింది. ఖాళీగా ఉన్న టీజీవో అధ్యక్ష పోస్ట్ ని కొంగర వెంకటేశ్వరరావు (ఏడీఏ) నీ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. తదననంతరం కొంగర వెంకటేశ్వరరావును జిల్లా అధ్యక్షులుగా ప్రకటించారు. అదేవిధంగా ఇప్పటివరకు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న మల్లెల రవీంద్ర ప్రసాద్ ను ఖాళీగా ఉన్న అసోసియేట్ ప్రెసిడెంట్ పోస్ట్ ని కార్యవర్గ సభ్యులుచే ఏకగ్రీవంగా ఆమోదించి ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ ను రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకోవడం జరిగింది. ఖాళీ అయిన ట్రెజరర్ పోస్ట్ కి డాక్టర్ సూరంపల్లి రాంబాబు ను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సభ్యులకు టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు, టిజిఈజెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, పుష్పరాజ్, ఎం సతీష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, అరుణ కుమారి, గోపాలకృష్ణ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్ మాధవరావు, కార్యదర్శి డాక్టర్ బి. రవికుమార్, డాక్టర్ కె. కిరణ్ కుమార్, డాక్టర్ బి శ్రీనివాస్, అదేవిధంగా అగ్రికల్చర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు భాస్కర్ వారి కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గంగాధర రెవెన్యూ కార్యాలయములో జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గంగాధర అక్టోబర్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈరోజు ఉదయం గంగాధర తహశీల్దార్ కార్యాలయమును జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కరీంనగర్ గారితో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు, భూ భారతీ కార్యక్రమములో వచ్చిన దరఖాస్తుల విచారణ పురోగతి, పెండింగ్ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని సిబ్బందినీ ఆదేశించారు.. అలాగే సాదా బైనామా దరఖాస్తులను, ప్రభుత్వ భూమి గురించి వచ్చిన దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించి రిపోర్ట్ నివేదికలను పరిశీలించారు... ఈ కార్యక్రమంలో కే.మహేశ్వర్ సార్, తహశీల్దార్ రజిత మేడం , నాయబ్ తహశీల్దార్ కళావతి మేడం, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో బాకీ కార్డ్స్ విడుదల



**- మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలు మేరకు**



**నర్సంపేట అక్టోబర్ 06, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ భాకీ కార్డ్స్ విడుదల చేసిన పట్టణ పార్టీ శ్రేణులు.ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ డాక్టర్ లెక్కల విద్యా సాగర్ రెడ్డి మాట్లాడుతూ. వంద రోజులలో 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతుంది. రైతులను, రైతు కూలీలను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసినా కాంగ్రెస్ పార్టీ. రైతులకు సంపూర్ణంగా రుణమాఫీ చేయలేదు, రైతు భరోసాను ఎగబెట్టారు, వడ్లకు బోనస్ ఇవ్వలేదు అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన యూరియా కొరతతో రైతులు మహిళలలు చిన్నపిల్లలు కుటుంబాలతో సహా నెలల తరబడి క్యూ లైన్ లో నిలబడి అనేక ఇబ్బందులు పడ్డారు.అమలు కాని హామీ లు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారెం టీ కార్డు పేరు మీద కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలల పాలనలో ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేయలేదు. రైతులను ,మహిళలన, యువకులను, నిరుద్యోగులను అన్ని వర్గాల ప్రజలను హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెప్పాలి.ఎన్నికల గ్యారెంటీ కార్డు ప్రకారం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి .ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్ రెడ్డి, బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, గందే చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, పట్టణ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నాయిని వేణుచంద్, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు బీరం నాగిరెడ్డి, పుల్లూరి స్వామి, సంపంగి సాలయ్య, తోటకూరి సదానందం, కదారి కుమారస్వామి, మచ్చిక నరసయ్య గౌడ్, గాంధీ, రమేష్ పున్నం రమేష్, చాప్టర్తి బిక్షపతి, పద్మనాభ రెడ్డి, రాంప్రసాద్, బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, నల్ల రవీందర్, పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**చిట్యాల అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల అందుకుతాండ మరియు వెంచరామి గ్రామం లో గ్రామశాఖ అధ్యక్షులు దాసరి తిరుపతి ఆధ్వర్యములో నిర్వహించిన కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చిట్యాల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాట్లాడుతూ ,గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు అని లేనిపోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్క గ్యారెంటీని తీర్చకపోవడం సిగ్గుచేటు అని అన్నారు ప్రజలను మోసం చేస్తూ మళ్ళీ రాబోయే స్థానిక ఎన్నికలలో ఓట్ల కోసం విచ్చేస్తే వారికి తగిన బుద్ధి చెప్పాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు ఈ యొక్క కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షులు థౌటం నవీన్ ,మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్రావు కాసు కుమార్ భూక్య రాజు.పల్లె శశిధర్ రెడ్డి.భూక్య మోహన్ కాసు సురేష్ మేకల పోశాలుపుల్లల సదయ్య అన్నబోయిన నారోత్తం పుల్లాల వెంకటేష్ ఆడకాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం...

**● రేకుర్తిలోని లక్ష్మీ నరసింహ కాలనీ లబ్దిదారుడి ఇంటికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన సుడా చైర్మన్...**





**కరీంనగర్,అక్టోబర్06(పీసీడబ్ల్యూ న్యూస్):** అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.రేకుర్తి లోని లక్ష్మి నరసింహ కాలనీలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుడు మహమ్మద్ అబ్దుల్లా ఇల్లు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేస్తామని రానివారు ఎవ్వరు ఆందోళన చెందవద్దని రెండో విడతలో అవకాశం వస్తుందని పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీ నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.భూమి లేని నిరుపేదలకు గాంధీ నగర్ లోని డబుల్ బెడ్రూమ్ ఇండ్లు పూర్తి చేసి కొంతమందికైనా ఇచ్చి ఆదుకుంటామని నరేందర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు మొదలు పెట్టిన మహమ్మద్ అబ్దుల్లాకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆస్తాపురం రమేష్,ఎండి చాంద్,ఊరడి లత,అస్తపురం తిరుమల,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పర్వతం మల్లేశం,ఆవూరి లత,వారాల నర్సింగం,లక్కెపెల్లి మల్లేశం,మ్యాక శ్రీనివాస్,దుబ్బుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగరాలి...

- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏరాజకీయ పార్టీతో పొత్తు ఉండదు.
- కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి యాసర్ అర్ఫాత్.
- కరీంనగర్లో 38 స్థానాల్లో కమిటీలు వేశాం, మున్సిపల్ ఎన్నికల్లో 25 స్థానాల్లో పోటీ చేసేందుకు అనుమతి ఇవ్వండి.
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి.









**కరీంనగర్,అక్టోబర్06(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని, ఏ రాజకీయ పార్టీతో పొత్తు ఉండబోదని, ఎంఐఎం కార్యకర్తలు ప్రతి డివిజన్లో సమిష్టిగా అందరిని కలుపుకుపోతూ, వర్గ విభేదాలను పక్కన పెట్టి, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం పార్టీ జెండాను ఎగుర వేయాలని, సర్పంచ్ ,జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో సైతం పోటీ చేసి సత్తా చాటలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసిర్ అర్ఫాత్ పిలుపునిచ్చారు. ఎంఐఎం అధినేత భారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆదివారం దారుస్సలాం ఎంఐఎం పార్టీ కార్యాలయంలో జిహెచ్ఎంసి కార్పొరేటర్ సలీం బేగ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి కరీంనగర్ నగర కమిటీ నాయకులతో, మాజీ కార్పొరేటర్లతో, కార్యకర్తలతో ముఖాముఖిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా గులాబ్ అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో 66 డివిజన్లకు గాను 38 డివిజన్లలో కమిటీలు వేశామని, 25డివిజన్లలో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఈ25 డివిజన్లలో ఎంఐఎం పార్టీ అభ్యర్థులు గెలిచే అవకాశం ఉన్నందున పోటీ చేసేందుకు అనుమతి కల్పించాలని, జిల్లా ఇన్చార్జి యాసిర్ అర్ఫాత్ కు, మిగతా అబ్జర్వర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్, జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం ఎంఐఎం పార్టీ పోటీ చేసి సత్తా చాటుతుంద న్నారు. ఉమ్మడి ఎంఐఎం జిల్లా ఇన్చార్జ్ యాసర్ అరఫాత్ మాట్లాడుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి, రామగుండం, కరీంనగర్, పెద్దపల్లిలో సైతం ఎంఐఎం పార్టీ పోటీ చేసి పెద్ద ఎత్తున విజయం సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఎంఐఎం పార్టీలో చేరే వారి కోసం అందరికీ తలుపులు తెరిచే ఉంచామన్నారు. ఈసందర్భంగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచన మేరకు, పార్టీ అధ్యక్షుడి నిర్ణయమే సుప్రీం అని, పార్టీ బలోపేతం కోసం అధ్యక్షుడు తీసుకున్న నిర్ణయాలకు యావాన్మంది ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు కట్టుబడి పనిచేయాలని, ఎంఐఎం శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో, పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావాహులందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసిర్ అరఫాత్ కు, గులాం అహ్మద్ అలుగునూర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం సమావేశం ముగిశాక దారుస్సలామ్ లో గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎంఐఎం శ్రేణులు యాసిర్ అర్ఫాత్ కు, అబ్జర్వర్లకు ఆత్మీయంగా సన్మానం చేశారు. జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహాన్, ఎంఐఎం నాయకులు బర్కత్ అలీ, హాఫిజ్ యూసుఫ్, ఖమరొద్దీన్, ఆతిన, ఖాజా, ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖీల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, ఆరిఫ్ అహ్మద్, మాజిద్ హుస్సేన్, నాయకులు అలిబాబా, అజర్ దబీర్, వాజిద్ అలీఖాన్, సాజిద్, అంజద్ ఖాన్, ఖాజా మజహరొద్దీన్, తాజుద్దీన్, కాజమ్ ఖాన్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెలాఖరు వరకు యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**● యూరియా పంపిణీ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూన్యూస్):-** వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండింగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూంలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రేసీ కాలేజ్, ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల, బారుగూడెంలోని మహ్మదీయ కళాశాలల నందు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ సెంటర్ ఏర్పాట్లను సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి పరిశీలించారు. స్థానిక సంస్థలకు ఎన్నికల తర్వాత భద్రత, స్ట్రాంగ్ రూమ్ లలో పోలీసు బందోబస్తు, సీసీ కెమెరా ఏర్పాటు, పార్కింగ్ ఏరియా, కిటికీలకు తలుపులకు జాలీల అమరిక, వర్షం వలన ఏలాంటి జల్లు రాకుండా మరమ్మత్తులు, సరిపడా లైటింగ్ పటిష్టమైన ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. గ్రేసీ కళాశాలలో కొణిజర్ల, వైరా, చింతకాని మండలాలు, ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు సింగరేణి, కామేపల్లి, రఘునాథపాలెం మండలాలు, మహ్మదీయ కళాశాల నందు తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం రూరల్ మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిసిపి ప్రసాదరావు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ డ్యూటీ ఉద్యోగులకు భోజనం ప్యాకెట్లు

**● ఉద్యోగుల కష్టార్జితాన్ని గుర్తించి భోజనం ప్యాకెట్లు అందజేసిన ఖమ్మం రిజినల్ మేనేజర్ సరిరామ్ ● కృతజ్ఞతలు తెలియజేసిన ఆర్టీసీ ఉద్యోగులు**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** దసరా పండుగ రద్దీ నేపథ్యంలో భోంచేసే సమయం కూడా లేకుండా పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల కష్టార్జితాన్ని గుర్తించిన ఖమ్మం రిజినల్ మేనేజర్ సరిరామ్ ఎన్నడూ లేనివిధంగా డ్యూటీలో ఉన్న వారందరికీ భోజన ప్యాకెట్లు అందించి ఆకలి తీర్చారు. సోమవారం డ్యూటీలో ఉన్న కండక్టర్లు, డ్రైవర్లు, సూపర్వైజర్లు, సెక్యూరిటీ సిబ్బంది అందరికీ స్వయంగా ఆర్ఎం చేతుల మీదుగా భోజనం ప్యాకెట్లను అందజేశారు. దసరా పండుగ రద్దీ నేపథ్యంలో టీజీఎస్ ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఆదేశాల మేరకు, ప్రజాసేవే లక్ష్యంగా, అత్యవసర సేవలో భాగంగా నిరంతరాయంగా పనిచేస్తున్న తమ ఉద్యోగులకు భోజనం ప్యాకెట్లు అందించడం జరిగిందని ఆర్ఎం సరిరామ్ తెలిపారు. డ్యూటీ రీత్యా పండుగ సమయాల్లో నిత్యం బిజీగా ఉంటూ పనిచేస్తున్న మాకు ఆకలి టైం లో భోజనం ప్యాకెట్లు అందించి ఆకలి తీర్చిన ఆర్ఎంకు ఆర్టీసీ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజినల్ మేనేజర్ మల్లయ్య, డిఎం శివప్రసాద్, సెక్యూరిటీ ఎస్ఐ కోటాజీ, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదను మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్టులు

**● "టీ డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్"**

**● "టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా కమిటీ బృందం"**



**వరంగల్ జిల్లా అక్టోబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ బృందం.. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి కలెక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సమస్యలను పరిష్కరించాలని టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ తరపున జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోడేటీ అశోక్,కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు,ఈర్ల సురేందర్,జోగుల కుమారస్వామి,జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్,జిల్లా ఉప అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి,నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కుంటమల్ల అరవింద్,దోనాల రమేష్, తోకల శ్రీనివాస్ రెడ్డి,రౌతు హరికృష్ణలు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ జెండా ఎగురవేయాలి

**● బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి**

**చిట్యాల సెప్టెంబర్ 6 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి చందుపట్ల కీర్తి రెడ్డి మాట్లాడుతూ "రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయతీలో బీజేపీ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కట్టుబడి పని చేయాలనీ . ZPTC, MPTC, సర్పంచులు, వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవడం ద్వారా గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బీజేపీ బలమైన పునాది ఏర్పడుతుంది," అని పిలుపునిచ్చారుజిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ,"భారతీయ జనతా పార్టీ ఈరోజు దేశవ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి మార్గంలో దూసుకుపోతోంది. తెలంగాణలో కూడా బీజేపీ పట్ల ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ప్రతి కార్యకర్త ఈ విశ్వాసాన్ని మరింత బలపరచాలి," అని అన్నారు.పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తీగల జగ్గయ్య గారు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గలీఫ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శశి జిల్లా కార్యదర్శి సుధా గాని శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శిలు మైదాం శ్రీకాంత్ రావుల రాకేష్ మరియు జిల్లా నాయకులు మండల నాయకులు వివిధ మోర్చాల అధ్యక్షులు కార్యదర్శులు శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ అభ్యర్థిని ఖరారు చేసుకున్న గ్రామస్తులు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం లోని ఎంకేపల్లి, చందాపూర్, అంకెనపల్లి మూడు గ్రామాలకు కలిపి ఒకే ఎంపీటీసీ అభ్యర్థిని నిలబెట్టు కుంటామని మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. రాబోయే ఎలక్షన్స్ లో రిజర్వేషన్ దామాషా ప్రకారం ఎస్సీ మహిళ రిజర్వేషన్ రావడం జరిగింది. దాంతో ఈ మూడు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి ఉమ్మడిగా ఒక అభ్యర్థిని నిర్ణయించుకుందామని సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో మూడు గ్రామాలకు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థిగా బూరుగుపల్లి సుమలతని ప్రకటించడం జరిగింది. దీనికి మూడు గ్రామాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉమ్మడి నిర్ణయం తీసుకొని వారు అభ్యర్థిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ మూడు గ్రామాలైనటువంటి చందాపూర్ అంకెనపల్లి ఎంకేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగరిగారి సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోల్డ్ రిఫ్ దగ్గు మందును నిషేధించిన తెలంగాణ ప్రభుత్వం

**రాజస్థాన్ మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కోల్డ్ రిఫ్ దగ్గు మందు తాగి చనిపోయిన చిన్న పిలలు**

**అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం.**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కాలంలో రాజస్థాన్,మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో కోల్డ్ రిఫర్ దగ్గు మందు తాగి కొంతమంది చిన్న పిల్లలు చనిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు. తమిళనాడు రాష్ట్రంలోని శ్రేసన్ ఫార్మా కంపెనీ తయారు చేసిన కోల్డ్ రిఫ్ దగ్గు మందు తాగడం వల్ల రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోయిన చిన్నారులుదీంతో ఈ సిరప్ ను తెలంగాణలో నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు.

## సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో హరీష్ రావుకి ఘన స్వాగతం పలికారు.నియోజకవర్గ కార్యకర్తలతో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హరీష్ రావు ను కలిశారు.ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని, మాజీ మంత్రి హరీష్ రావుని పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువాతో సన్మానించి, పుష్ప గుచ్చం తో సత్కరించారు. సంగారెడ్డి నియోజకవర్గ స్థితి గతులపై చర్చించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత మొదలైంది.మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని హరీష్ రావు జోషియం చెప్పారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని హరీష్ రావు పేర్కొన్నారు.కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ కృష్ణ



**చిట్యాల అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి (సి) గ్రామానికి చెందిన జంగా శ్రీధర్(కరెటా) తండ్రి జంగా భద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో బాధ పడుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీ కృష్ణవారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలుకల రాయకోమురు,మాజీ ఎంపీటీసీ అనిల్,యూత్ నాయకులు అల్లం రాజు తదితరులు పాల్గొన్నారు...

# ఎంబీబీఎస్ సీటు సాధించిన గురుకుల విద్యార్థిని



**ఘనంగా సన్మానించిన మాజి మంత్రి హరీష్ రావు,ఎమ్మెల్యే మాణిక్ రావు**

**మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో(బుచినెల్లి) చదివిన విద్యార్థి**

**ఫలిస్తున్న కెసిఆర్ దూరదృష్టి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంఝరసంఘం మండలం బొప్పన్పల్లి గ్రామానికి చెందిన సయ్యద్ కుమార్తె ఫిర్దోస్ నీట్‌లో క్వాలిఫై అయ్యి సిద్దిపేటలోని సురభి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్‌లో ఉచిత సీటు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మాజీ మంత్రివర్యులు, డి ఆర్ ఎస్ పార్టీ సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు,స్థానిక జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్‌రావు. విద్యార్థిని శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, బి ఆర్ ఎస్ పార్టీ బొప్పనపల్లి గ్రామ అధ్యక్షులు నాగన్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ 2021లో సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ మండలం భూచనల్లి తెలంగాణ ప్రభుత్వ మైనారిటీ గురుకులం ప్రారంభం సందర్భంగా ఫ్యూచర్ లో ఏం అవుతావు అమ్మా?" అని అడిగిన ప్రశ్నకు "డాక్టర్ అవుతాను" అని చెప్పింది విద్యార్థిని ఫిర్దోస్. చెప్పడమే కాదు, కష్టపడి చదివి అన్న మాట నిలబెట్టుకుంది. నేడు ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఒక్క ఫిర్దోస్ మాత్రమే కాదు, జహీరాబాద్ నియోజకవర్గం లోని అదే మైనారిటీ గురుకులం నుండి మరో 8 మంది విద్యార్థినులు, అలాగే అల్గోల్ మైనారిటీ గురుకులం నుండి 7 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో గురుకుల విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారు. కేసీఆర్ గొప్ప, దూరదృష్టి ఆలోచనతో ప్రారంభించిన గురుకులాలు, పేద మధ్యతరగతి విద్యార్థులకు వరంగా మారాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బిడ్డల లక్ష్య సాధనకు తోడ్పాటు అందిస్తూ, వారి కలలను సాకారం చేస్తున్నాయి. గురుకులాల్లో చదివిన విద్యార్థులు డాక్టర్లుగా, ఇంజినీర్లుగా, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందిస్తున్నారు. ఇది కేసీఆర్ దూరదృష్టి, గురుకులాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయుల కృషి,తల్లిదండ్రుల విశ్వాసం వల్ల సాధ్యమైంది. తెలంగాణ రాకముందు మొత్తం 290 గురుకులాలు మాత్రమే ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం వాటిని 1020కి పెంచింది. నాడు కేవలం 2 మైనారిటీ గురుకులలు ఉంటే ఆ సంఖ్యను 204కు పెంచింది. మొత్తంగా గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను లక్షన్నర నుండి ఆరున్నర లక్షలకు పెంచింది. గతంలో ఇంటర్ చదువు గురుకులాల్లో అందుబాటులో ఉండేది కాదు. పది తరగతి పూర్తి చేసిన తర్వాత పేద విద్యార్థులు పనులకు వెళ్లేవారు. దీన్ని మార్చడానికి కేసీఆర్ అన్ని గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసి, ఉన్నత విద్యను చేరువ చేశారు. ఇంటర్ తర్వాత డిగ్రీ చేయడం ఒకప్పుడు ఎంతో కష్టం, ముఖ్యంగా మహిళలకు. దీనికి పరిష్కారంగా కేసీఆర్ 30 డిగ్రీ కాలేజీలను ప్రత్యేకంగా ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా రెసిడెన్షియల్ లా కాలేజీని కూడా తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించి దేశానికి ఆదర్శంగా నిలిచింది. పేద పిల్లల విద్యపై పెట్టుబడి కూడా రాష్ట్ర అభివృద్ధిలో భాగమని కేసీఆర్ నమ్మారు. రేపటి తరంపై పెట్టే పెట్టుబడిని అద్భుత సంపదగా భావించారు. విద్యార్థుల కోసం చేసే ఖర్చును క్యాపిటల్ ఎక్స్పెండిచర్ గా నిర్వచించారు. ఒక పేద ఇంట్లో ఒక ఇంజినీర్ లేదా ఒక డాక్టర్ చదివే అవకాశం రావడం గొప్ప విషయం. వారి వల్ల ఆ కుటుంబం మాత్రమే కాదు, ఒక తరం మొత్తంలో మార్పు వస్తుంది. కేసీఆర్ దీన్ని నమ్మారు కాబట్టి, విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి కల్పించి చదువుకునే అద్భుత అవకాశాలు అందించారు. మీరు మంచి స్థాయికి చేరుకుని, తిరిగి సమాజానికి ఇవ్వాలి. మీ ఊరికి, మీ స్నేహితులకు, పేదలకు,గురుకుల సొసైటీకి ఏదో విధంగా తోడ్పాటు అందించాలని విద్యార్థులకు పిలుపునిస్తున్నా. ఒక్క ఫిర్దోస్ మాత్రమే కాదు, అల్గోల్ మైనారిటీ గురుకులం నుండి 7 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ సీట్లు సాధించారు అని హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ గొప్ప ఆలోచనతో ప్రారంభించిన గురుకులాలు, పేద, మధ్యతరగతి విద్యార్థులకు వరంగా మారాయి అని అన్నారు.

# సిగాచీ పరిశ్రమ ఘోర ప్రమాదానికి 100 రోజులైనా అందని పూర్తి పరిహారం

- **బాధిత కార్మిక కుటుంబాలకు అందని ప్రభుత్వం ప్రకటించిన పూర్తి పరిహారం**
- **బాధిత కుటుంబాలకు మిగతా 75 లక్షలు నష్టపరిహారం ఒకే విడతలో వెంటనే ఇవ్వాలి**
- **ఘోర ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు మృతిచెందితే యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోరా..?**
- **7న చలో లేబర్ కమిషనర్ (హైదరాబాద్ ) ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయండి**
- **సిఐటియు పాశమైలారం పారిశ్రామిక క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పాశమైలారం పారిశ్రామిక వాడలో గలసిగాచీ పరిశ్రమల్లో ఘోర ప్రమాదం జరిగి వంద రోజులైనా బాధిత కుటుంబాలకు పూర్తి పరిహారం అందలేదని, మిగతా 75 లక్షల నష్టపరిహారం ఒకే విడతలో వెంటనే ఇవ్వాలని ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు పాశమైలారం క్లస్టర్ కమిటీ కన్వీనర్ అతిమేల మాణిక్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈరోజు జరిగిన క్లస్టర్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదం జరిగి వంద రోజులు అయినా సీఎం ప్రకటించిన నష్టపరిహారానికి అతిగతి లేదని ప్రభుత్వాన్ని ఎద్దేవా చశారు. సీఎం యాజమాన్యం ప్రకటించిన నష్టపరిహారాన్ని ఒకే విడతలో ఇవ్వాలని లేదంటే చలో లేబర్ కమిషనర్ కార్యాలయం హైదరాబాద్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. కార్మిక కుటుంబాలను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అన్నారు. ఘోర ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు చనిపోతే పరిశ్రమ యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మృతి చెందిన 54 మంది బాధిత కుటుంబాలకు మిగతా 75 లక్షలు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 2 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని,గాయపడిన 28 మంది క్షతగాత్రులకు పూర్తి నష్టపరిహారం ఇవ్వాలని,మిగత 61మంది కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. అక్టోబర్ 7న జరిగే లేబర్ కమిషనర్ ఆఫీస్ ధర్నా ఉదయం 10 గంటలకు ఉంటుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలో క్లస్టర్ నాయకులు శాంత కుమార్ రాజు సుధాకర్ వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమా వాళ్ళకి విరుద్ధంగా కాంగ్రెస్ నేతలు ఓటర్ కార్డులు పంచుతున్నారు

- **ఓటర్ ఐడి కార్డుల డిస్ట్రిబ్యూషన్ పేరుతో బహిరంగంగా ఓటర్లను ప్రలోభ పెట్టే కార్యక్రమం చేస్తున్న కాంగ్రెస్**
- **ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల కాలంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పరమపదించడంతో ఆ నియోజకవర్గంలో ఉప ఎన్నిక అనివార్యమైంది దీంతో ఎన్నికల కమిషన్ ఇటీవల ఉప ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఎన్నికల కూడా అమలులో ఉన్న సమయంలో, ఎన్నికల నియమావలి కి విరుద్ధంగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో కాంగ్రెస్ నేతలు ఓటర్ ఐడీ కార్డులు పంచుతున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేతలు "ఓటర్ కార్డ్ డిస్ట్రిబ్యూషన్" పేరుతో బహిరంగంగా దుకాణం పెట్టుకుని కార్డులను పంచుతున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ చేతుల్లోకి రావాల్సిన ఓటర్ కార్డులు కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఎట్లా వచ్చాయి? GHMC కమిషనర్లు, ఎన్నికల అధికారులూ ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని రఘునందన్ రావు ప్రశ్నించారు. కొత్త ఓటర్ కార్డులను పంచుతున్న నవీన్ యాదవ్ పోటీకి ఎలా అర్హుడు అవుతాడు అని ప్రశ్నిస్తూ,ఓటర్ ఐడి కార్డులు ఎవరి అనుమతితో పంచుతున్నారు? GHMC కమిషనర్నా ఇచ్చారు? లేక ఎన్నికల కమిషనా?" అని అన్నారు. కాంగ్రెస్ నేతల చేతుల్లోకి ఓటర్ ఐడి కార్డులు ఎలా వెళ్ళాయో ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. SIR చేస్తామంటే గగ్గోలు పెట్టే మేధావులు ఈ కార్డుల చోరీపై కూడా స్పందించాలి. SIR చేస్తామంటే ఓట్ల చోరీ అంటున్నారు,మరి ఇది ఐడీ కార్డుల చోరీ కాదా?" అని వ్యాఖ్యానించారు. ఎన్నికల కమిషన్ తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు.

## ఎంకేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా యువ నాయకుడు నగరిగారి సాయికుమార్

**ప్రకటించిన టిజిఐఐసి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నిర్మల జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాల్లో యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని అనడానికి ఇదే నిదర్శనం అని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఎంకేపల్లి గ్రామానికి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ తరపున యువతకు యువ నాయకులకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. కాబట్టి ఎంపల్లి గ్రామానికి ఎస్సీ రిజర్వేషన్ రావడంతో ఆ గ్రామానికి ఎన్నో రోజులుగా సేవలందిస్తున్నటువంటి నగరిగారి సాయికుమార్ ని సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించడం జరిగింది. నగరిగారి సాయికుమార్ యువ నాయకులు ఇంతకుముందు జై భీమ్ ఫౌండేషన్ అనే సంస్థ స్థాపించి దాని ద్వారా గ్రామానికి ఎన్నో సేవలు అందించారు. ఈ సేవలను గమనించిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి,వారి సతీమణి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి సాయికుమార్ ని ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులుగా అలాగే ఎంకేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. దాంతో యువతలో రాజకీయం అంశాలు, గ్రామ అభివృద్ధి, నిరుద్యోగ సమస్యలపై అవగాహన కల్పించడం ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు అండగా ఉండడం లాంటి ఎన్నో కార్యక్రమాలు జై భీమ్ ఫౌండేషన్ సభ్యులు, యువతను కలుపుకొని సాయికుమార్ ఎంకేపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. కాబట్టి ఎంకేపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నగరిగారి సాయికుమార్ ని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని గ్రామ ప్రజలు పార్టీ నాయకులు ముఖ్యంగా యువత, జై భీమ్ ఫౌండేషన్ సభ్యులు చాలా సంతోషం వ్యక్తం చేశారు. యువ నాయకులు చదువుకున్న వ్యక్తి అయినటువంటి నగరి గారి సాయికుమార్ గెలుపు కోసం సాయి శక్తుల కృషి చేస్తామని జై భీమ్ ఫౌండేషన్ సభ్యులందరూ ముక్తకంఠంతో నినదించారు.

# డ్రగ్స్ అనే మహమ్మారిని జిల్లాలో నుండి పారద్రోలాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖరరావు
- ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రారంభం




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డ్రగ్స్ మహమ్మారిని జిల్లాలో నుండి పారద్రోలాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ హైదరాబాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఖమ్మం వారి ఆదేశానుసారం ఖమ్మం ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక లీగల్ ఎయిడ్ సెంటర్, లీగల్ ఎయిడ్ క్లినిక్, డి–అడిక్షన్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రగ్స్ అనే మహమ్మారి సమాజాన్ని నాశనం చేస్తోందని, ఖమ్మం జిల్లాను ఫ్రీ డ్రగ్స్ డిస్ట్రిక్ట్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలు, యువత పక్కదారి పడకుండా వారిని గుర్తించి మార్గదర్శనం చేయడం మన అందరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. డ్రగ్స్ కు బానిసలైన వారిని గుర్తించి వారికి కౌన్సిలింగ్, మెడిసిన్, పునరావాసం ద్వారా సహాయం అందించే బాధ్యతను న్యాయ సేవాధికారి సంస్థ తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి సెంటర్లు ప్రారంభించబడినట్లు వెల్లడించారు. డ్రగ్స్ వ్యసనంపై కాలేజీలు, పాఠశాలల్లో ప్రసంగాలు, అవగాహన సమావేశాలు నిర్వహించి యువతలో చైతన్యం కల్పించాలని కోరారు. ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఆసుపత్రులలో ఎటువంటి సమస్యలు ఎదురైనా ఈ క్లినిక్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్, డాక్టర్ సౌమ్య, ఇతర వైద్యులు, సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు







## జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ.పద్మశ్రీ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి గుడికందుల జ్యోతి

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ. పద్మశ్రీ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి గుడికందుల జ్యోతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెప్టెంబర్ నెలలో పదవీవిరమణ పొందిన సిబ్బంది కోసం సోమవారం ప్రజావాణి అనంతరం ఏర్పాటు చేసిన రిటైర్మెంట్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసి అభివృద్ధిశాఖ పరిధిలో సహాయ బీసి అభివృద్ధి అధికారిగా పనిచేసిన మందుల ఈదయ్య, వెటర్నరీశాఖలో ఆఫీస్ సబార్డినేట్ జి. సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఎ. పద్మశ్రీ, జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి గుడికందుల జ్యోతి లు మాట్లాడుతూ... పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని, మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని, ప్రజలకు వివిధ రంగాలలో దశాబ్దాలకాలంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన సహాయ బిసి అభివృద్ధి అధికారి మందుల ఈదయ్య మాట్లాడుతూ.. బీసీ అభివృద్ధి శాఖలో హాస్టల్ సంక్షేమ అధికారిగా విధులలో చేరి నేడు సహాయ బిసి అభివృద్ధి అధికారిగా 5 సంవత్సరాల నుంచి పనిచేస్తూ నేడు పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని అన్నారు. హాస్టల్స్ నిర్వహణ, తనిఖీ, వివిధ సంక్షేమ పథకాల అమలులో బీసీ అభివృద్ధి అధికారి సూచనలు మేరకు పనిచేయడం జరిగిందని అన్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వెటర్నరీ శాఖలో ఆఫీస్ సబార్డినేట్ గా పదవీ విరమణ పొందిన జి. సావిత్రి మాట్లాడుతూ... 25 సంవత్సరాలుగా తాను వెటర్నరీశాఖలో పని చేస్తున్నానని, తనకు సహకరించిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం డిఆర్ఓ పదవీ విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల త్వరితగతిన పూర్తిచేయాలి



## ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## మెరుగైన వనరుల ఏర్పాటుతో భావితరాలకు నాణ్యమైన విద్య

## చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ఖమ్మం జిల్లా రాష్ట్రానికి ఐకాన్ గా నిలువాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారుకలెక్టరేట్ లోని తన చాంబర్ నందు జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనులపై సోమవారం టిజిఇడబ్ల్యుఐడిసి సిఇ షఫీమియాతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. భవనాల నిర్మాణ పురోగతి పనుల నమూనా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... యంగ్ ఇండియా స్కూల్ సముదాయానికి చేరుకునే అప్రోచ్ రోడ్ల పనులు, తాగునీటి వసతి, పార్కింగ్, విద్యుదీకరణ, సబ్ స్టేషన్ ఏర్పాటు, టాయిలెట్లు, క్రీడా ప్రాంగణం, పైపులైన్, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు, అంతర్గత రోడ్లు, వసతి గృహాలు, 3వేల మంది విద్యార్థులు, స్టాఫ్ కు సరిపడ వసతుల కల్పనకు నాణ్యతతో యుద్ధప్రతిపాదన పనులు కొనసాగిస్తూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులను తీర్చిదిద్దబడతారని తెలిపారు. పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో ప్రయోజనం చేకూర్చే వరప్రదాయినిగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు నిలుస్తాయిని అన్నారు.

**ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక లభ్యత : జిల్లా కలెక్టర్కూపన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక అవసరమైన స్థాయిలో లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరెట్ లోని తన చాంబర్ లో మధిర నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల్లో ఇసుక లభ్యతపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరాకు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న వనరుల నుండి ఇసుక లభ్యత సమస్యకు పరిష్కారం చూపాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లులు చెల్లించడం జరుగుతుందని, ప్రతి మండల స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మేర ఇసుక అందుబాటులో పెట్టాలని, అదే సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవసరమైన మేర ఇసుకను సంబంధిత మండల ఇంజనీరు సిఫార్సు మేరకు తహసిల్దార్ కూపన్ జారీ చేసి ఇసుక సరఫరా చేయాలని అన్నారు. ఇసుక సరఫరాలో మండల స్థాయిలో ఉన్న సమస్యలను తహసిల్దార్లు ప్రత్యేకంగా పర్యవేక్షించి పరిష్కరించాలని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో స్థానిక అవసరాల మేరకు అవసరమైన ఇసుకను డంప్ చేయాలని అన్నారు.

**పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు....** పిల్లల రీడింగ్ స్కిల్స్ పెంపుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరెట్ లోని తన చాంబర్ లో సోమవారం 'ఎవరి చైల్డ్ రీడ్స్' కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే ప్రతి విద్యార్థికి తప్పని సరిగా చదివే సామర్థ్యం అందే దిశగా 'ఎవరి చైల్డ్ రీడ్స్' కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. చింతకాని మండలంలో ఎంపిక చేసిన 5 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద పిల్లలకు రీడింగ్ సామర్థ్యం పెంచేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన యాప్ ట్రయల్ రన్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ప్రతి రోజూ 'ఎవరి చైల్డ్ రీడ్స్' కార్యక్రమం క్రింద ఉపాధ్యాయులు ప్రత్యేక ఫోకస్ పెట్టి పిల్లలు చదివే సామర్థ్యం పెంపుదలకు కృషి చేయాలని, ప్రతిరోజు మధ్యాహ్నం 3.00 నుంచి 4.00 గంటల వరకు ఒక పీరియడ్ రీడింగ్ సామర్థ్యం కోసం కేటాయించాలని, నేటి (మంగళవారం) నుంచి ఈ కార్యక్రమం ప్రారంభం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా రీడింగ్ స్కిల్ అందాలని, పిల్లలు చదవడంతో పాటు చదివింది అర్థం చేసుకునే గ్రహణశక్తి పెంపొందించేలా మన బోధన ఉండాలని అన్నారు.

**అక్టోబర్ 8 లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు.....** అక్టోబర్ 8 లోపు స్థానిక సంస్థల (ఎంపీటీసీ, జెడ్పిటిసి) బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్డర్ ఇచ్చిన 4 రోజుల లోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణ చేయాలని, బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన సింబల్ బ్లాక్స్, పింక్, వైట్ పేపర్ మొదలైనవి సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గలవారు జెడ్పి సీఈఓ వద్ద 5వేల రూపాయల డిడి చెల్లించి టెండర్ ఫారం తీసుకోవాలని, ఆసక్తి గలవారు 50 వేల రూపాయల డిడితో కలిపి టెండర్ ఫారం అక్టోబర్ 8 లోపు సమర్పించాలని, అక్టోబర్ 8 సాయంత్రం 4.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో టెండర్ ఓపెన్ చేయడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. పీఆర్ ఎస్ఇ జి. వెంకటరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, విద్యా శాఖ ప్లానింగ్ కో–ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సిఎంఓ ప్రవీణ్, పీడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, తహసిల్దార్ లు, ఎంపీడీఓ లు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికునికి ఏఐటియుసి నివాళి

## ప్రభుత్వం నుంచి తక్షణ ఆర్థిక సాయం అందించాలి: కార్పొరేటర్ బిజి క్లెమెంట్

**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గుండెపోటుతో మరణించిన 43వ డివిజన్ మున్సిపల్ క్వార్టర్స్ లో నివాసం ఉండే కడియాల వీరబాబు(48)కు ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. గతంలో ఖమ్మంలో పారిశుధ్య కార్మికునిగా పనిచేసి ఇటీవల జవాన్ గా పదోన్నతి పొందిన వీరబాబు సోమవారం తెల్లవారు జామున తీవ్రమైన గుండెపోటుకు గురై మరణించడం బాధాకరం. వీరబాబుకు భార్య నాగమణి, కుమార్తెలు స్మృతి, మహేశ్వరి లు ఉన్నారు. మృతి వార్త తెలిసిన వెంటనే ఏఐటియుసి జాతీయ సమితి సభ్యులు, 43వ డివిజన్ కార్పొరేటర్ బిజి క్లెమెంట్ అక్కడకు చేరుకుని వీరబాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా క్లెమెంట్ మాట్లాడుతూ... వీరబాబు కుటుంబంలో ఒకరికి వెంటనే కార్పోరేషన్లో ఉపాధి కల్పించాలని కోరారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకోవాలని అందుకు తన వంతు ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నగిరికంటి కృష్ణ, సహాయ కార్యదర్శి తాళ్లపల్లి రాములు, నాయకులు ఇటికాల వెంకటేశ్వర్లు, నాగేంద్రబాబు, రమేష్, పాకాలపాటి సంపత్, బంగారి, సిపిఐ నాయకులు రాంబాబు, కటుకూరి సతీష్రెడ్డి, నాగేశ్వరరావు, హుస్సేన్ తదితరులు ఉన్నారు.



# ఖమ్మం జిల్లా కమలదళం

## జిల్లా కమిటీని ప్రకటించిన బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి

## యువతకు పెద్దపీట

## పార్టీ విస్తరణ, బలోపేతం లక్ష్యంగా 20 మందితో జట్టు

## స్థానిక ఎన్నికల దిశగా బలమైన జిల్లా బృందం సిద్ధం



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ బృందంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే క్రమంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, యువ నాయకత్వానికి ప్రాధాన్యం, అనుభవజ్ఞులకు బాధ్యతలు ఇచ్చేలా సమతుల్యత పాటించారు. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, అలాగే ఐటీ, సోషల్ మీడియా, మీడియా కన్వీనర్, కార్యాలయ కార్యదర్శి, కోశాధికారి వంటి బాధ్యతలతో సమగ్రమైన బృందంను ప్రకటించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధి, ప్రజా సేవే మా ప్రధాన ధ్యేయం. ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ సిద్ధాంతాలను విస్తరించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలం మరింత పెరిగేలా అందరం కలసి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గంలో జిల్లా ఉపాధ్యక్షులుగా వీరవెల్లి రాజేష్, సుదర్శన్ మిశ్రా, బానోత్ రవి రాథోడ్, నకిరకంటి వీరభద్రం, బట్టు వీరంరాజ, బండారు నరేష్ లు, జిల్లా ప్రధాన కార్యదర్శులుగా గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయుడు రాఘవరావులు, కార్యదర్శులుగా పమ్మి అనిత, కుంచం కృష్ణారావు, తమ్మెర రజినిరెడ్డి, రామశెట్టి నాగేశ్వరరావు, తొండెపు సైదేశ్వరరావు, పలనాగ సురేందర్ రెడ్డి లు, కోశాధికారి గా కొనతం లక్ష్మీనారాయణ, మీడియా కన్వీనర్ గా నెల్లూరి బెనర్జీ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ గా కందుల శ్రీకృష్ణ, ఐటీ ఇన్‌చార్జ్ గా బోయినపల్లి సురేష్, కార్యాలయ కార్యదర్శిగా నక్కల రవి గౌడ్ ను నియమించారు. నూతనంగా నియమితులైన సభ్యులందరికీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పునాదులు గ్రామ స్థాయిలో మరింత బలపడేలా ఈ బృందం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

## పోగొట్టుకున్న ఫోన్‌ని బాధితుడికి అందజేసిన ఎస్ఐ శ్రావణ్ కుమార్



**చిట్యాల అక్టోబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన చిలుక రాకేష్ తన 6 నెలల క్రితం చిట్యాల కి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో పోగొట్టుకొని చిట్యాల పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా చిట్యాల ఎస్ఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ లాల్ సింగ్ అట్టి మొబైల్ని సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో పొందుపరిచి వరంగల్ లో గుర్తించగా చిట్యాల ఎస్ఐ శ్రావణ్ కుమార్ వరంగల్ నుంచి మొబైల్ ని తెప్పించి చిలుక రాకేష్ కి అందించడం జరిగింది, తను పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ని తిరిగి ఇప్పిచ్చినందుకు చిట్యాల ఎస్ఐ కి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు.

## డీపీఆర్వోను కలిసిన జిల్లా తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ జర్నలిస్టు



**వరంగల్ జిల్లా అక్టోబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా డిపి ఆర్ ఓ మహమ్మద్ ఆయుబ్ ను ఇటీవల నూతనంగా ఎన్నుకున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున డి పి ఆర్ ఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు పోడేటి అశోక్ మాట్లాడుతూ... జర్నలిస్టులు అనేక సమస్యలతో బాధపడుతున్నారు. అగ్రిడిటేషన్ కార్డుల గడువును మరోసారి పొడిగించకుండా కొత్త కార్డులను ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్,మచ్చిక వెంకటేశ్వర్లు, జోగుల కుమారస్వామి,జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్,కొమ్ము రాజు,సంయుక్త కార్యదర్శి గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కుంటమల్ల అరవింద్, దోనాల రమేష్,తోకల శ్రీనివాస్ రెడ్డి,రౌతు హరికృష్ణలు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు జడ్జిపై దాడి... రాజ్యాంగంపై దాడే.



**బెల్లంపల్లి, అక్టోబర్ 06 (పీసీడబ్ల్యూ న్యూస్):**సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి రాజ్యాంగంపై చేసినట్లేనని పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు గోడిసెల శ్రీహరి, ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ మండిపడ్డారు. సోమవారం బెల్లంపల్లిలో న్యాయమూర్తి దాడిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్దిస్ట్ దళిత కమ్యూనిటీ నుంచి వచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి బిఆర్ గావాయ్ పై లాయర్ రాకేష్ కిషోర్ దాడిని రాజ్యాంగంపై మనువాద దాడిగా అభివర్ణించారు. రాజ్యాంగ బద్ధకంగా మాట్లాడటం, తీర్పులు ఇవ్వడాన్ని సహించలేక సహనం కోల్పోయినా మనువాది లాయర్ దాడికి దిగారన్నారు. అంతేకాకుండా సనాతన ధర్మాన్ని కించపరుస్తే ఊరుకునేది లేదని న్యాయమూర్తినే హెచ్చరించడం, క్షమించరాని నేరమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా రాకేష్ కిషోర్ పై కేసు నమోదు చేసి కఠి%శీ%గా శిక్షంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షలు అక్కు ఉమ, ప్రచార కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, అక్కు కృష్ణ, కార్యదర్శి అక్కుకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గొడిసెల స్వామి, దూబాసి రవి, సంయుక్త కార్యదర్శి ఉంద్రాల రవి, ముఖ్య సలహాదారులు వేల్పుల కనకయ్య, జెంజర్ల రవిరాజ్, ఎంజల కుమార్, జంగం డాక్టర్ పాల్గొన్నారు.

# కనుల పండుగగా ఎల్లమ్మతల్లి బోనాలు

- బోనాలు, డప్పుచప్పులతో మారుమోగిన నర్సంపేట
- ఎల్లమ్మ తల్లి,కంఠమహేశ్వర స్వామికి వందలాది బోనాల సమర్పణ





**నర్సంపేట:అక్టోబర్ 06,(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా మూడవరోజు రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలను కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు కోలా వెంకటేశ్వర్లు గౌడ్ కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగిన కంఠమహేశ్వర స్వామి మహోత్సవాలు నర్సంపేటలో నిర్వహిస్తున్నారు.గౌడ కుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి సురామాంబ, రేణుక ఎల్లమ్మ వనం మైసమ్మ, దేవతల ఉత్సవాలు నర్సంపేట పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో కంఠమహేశ్వరస్వామి రేణుక ఎల్లమ్మ లకు బోనాలతో నర్సంపేట పట్టణంలోని గౌడ కులస్తులందరూ , ఘటంకుండ పెద్దమనిషి, సారకోళ్ల పెద్దమనిషి, జయలక్ష్మి సెంటర్ నుండి పట్టణంలోని భవాని ఎలక్ట్రానిక్స్, ఫిష్ మార్కెట్ ద్వారా మహాత్మా గాంధీ విగ్రహం నుండి రామకృష్ణ దుకాణం నుండి సర్వకాస్ జెండా గద్ద నుండి ద్వారక పేట బైపాస్ రోడ్డు కల్లుమండ్వా నుండి శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం వరకు,పురవీధుల వెంట భాజా భజంత్రీలు నృత్యాలతో కదిలారు.పాకాల రోడ్డు కూడలిలో జెట్టి కళాకారులు చేసిన విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జెట్టి కళాకారులు పట్టుపోసి వివిధ కళారూపాలను ప్రదర్శించారు ఎల్లమ్మ తల్లి వేషాధారణ పలువురిని ఆకట్టుకున్నది.ఎల్లమ్మ నృత్యధారణ డప్పు కళాకారుల నృత్యాలతో నర్సంపేట పట్టణం మారుమోగింది. శ్రీకంఠమహేశ్వర స్వామి దేవాలయం చేరుకొని శ్రీ కంఠమహేశ్వర స్వామి, సురామాంబా, దేవతల కళ్యాణం పూజారులు నిర్వహించారు. అనంతరం రేణుక ఎల్లమ్మకు గావు పట్టడం కార్యక్రమాన్ని ఎల్లమ్మ తల్లి పూజారులు నిర్వహించారు. కన్నుల పండుగ బోనాల పర్వదినం ఘనంగా జరిగింది. ప్రతి ఇంటి నుంచి బోనాలు తరలివచ్చాయి. గౌడ కుటుంబాలు పట్టణంలో ఉన్న ప్రతి ఒక్క కుటుంబం బోనాలను చేసి ఎల్లమ్మతల్లికి వందలాది బోనాలు సమర్పించారు. కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు.ధూప దీప నైవేద్యాలతో వారివారి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కోల వెంకటేశ్వర్లు గౌడ్, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు గాదగొని సాంబయ్య గౌడ్, ఆర్థిక కార్యదర్శులు నాతి సధానందం గౌడ్, గిరగాని కిరణ్ గౌడ్, డైరెక్టర్స్ తాళ్ళ పెల్లి శ్రీనివాస్ గౌడ్, మొగల గాని సురేష్ గౌడ్, వేముల కృష్ణ గౌడ్, గిరగాని రమేష్ గౌడ్, నాగేల్లి ప్రమోద్ గౌడ్,చుక్క రవి గౌడ్, బొట్టు పెద్దమనిషి కొయ్యడి కొమురయ్య గౌడ్, సారుకోల పెద్దమనిషి గిరగాని చంద్రమౌళి గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగలి వెంకటనారాయణ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు సోల్తి సారయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, కార్యదర్శి మాచర్ల అయిలు మల్లు, ఉడుగుల శ్రీనివాస్ గౌడ్, గౌడ్ మాజీ అధ్యక్షులు వరుసగా ఐలు సమ్మయ్య గౌడ్, చుక్క కనుకయ్య గౌడ్, పుల్లూరి చిన్న రవి గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, గౌడ వెల్ఫేర్ సభ్యులు బూర వేణు గౌడ్, గండి రాము గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, తాళ్ళపెల్లి చంద్రమౌళి గౌడ్, డాక్టర్ పుల్లూరు శ్రీనివాస్ గౌడ్,కొయ్యడి సంపత్ గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నేతలు సీనియర్ రిపోర్టర్స్ కారుపోతుల విజయ్ కుమార్ గౌడ్,వడ్లకొండ పవిత్రన్ గౌడ్, గొడిశాల సదానందం గౌడ్,బుర్ర వేణు గౌడ్ పాల్గొన్నారు.

## వృత్తి విద్య రిటైల్ కోర్సులపై అవగాహన



**చిట్యాల అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మోడల్ పాఠశాల, కళాశాల .విద్యార్థులకు వృత్తి విద్య రిటైల్ కోర్సుల పై అవగాహన కల్పించారు. రేగొండ ఎస్ ఎస్ సూపర్ మార్కెట్ మరియు ఎస్ ఆర్ మార్ట్ నందు క్షేత్రస్థాయిలో ఒకేషనల్ కోఆర్డినేటర్ అనిల్, పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. వృత్తివిద్య రిటైల్ ఒకేషనల్ కోర్స్ లో భాగంగా ఇంటర్నె షిప్ అవగాహన, సూపర్ మార్కెట్స్ లో మార్కెటిం గ్ ఎలా చేయాలి, కస్టమర్స్ తో ఎలా మెలగాలి స్టాక్ ఎలా మైంటైన్ చెయ్యాలి వంటి అంశాలపై విద్యార్థులకు పది రోజులపాటు అవగాహన కల్పిస్తున్నామని ఒకేషనల్ రిటైల్ ఉపాధ్యాయుడు డి శ్రీకాంత్ తెలిపారు. ఎస్ ఎస్ ఏ హైదరాబాద్ నుండి కోఆర్డినేటర్లు సూపర్ మార్కెట్స్ ని విజిట్ చేశారు. స్టూడెంట్స్ అందరూ మార్కెటింగ్ ఫీల్డ్ లో త్వరగా జాబ్ లో సెట్ అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష నుండి రాజు. సూపర్ మార్కెట్ నిర్వాహకులు సాయి, కమలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ ప్రారంభంపై నిర్లక్ష్యం దేనికి..?

**ఎమ్మెల్యేలు మారుతున్నారు కానీ చిట్యాల అభివృద్ధిలో మార్పు లేదు.**

**చిట్యాల అక్టోబర్ 6(పిసిడబ్ల్యూ న్యూస్):** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆద్వర్యం లో సమావేశం నిర్వహించడం జరిగింది.పాల్గొన్న ABVP ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజు కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రం లో బస్టాండ్ నిర్మించి సుమారుగా 10 సంవత్సరాలు అవుతున్న ప్రారంభానికి నోచుకోవడం లేదు అని ,బస్టాండ్ అందుబాటులో ఉంటే మారుమూల విద్యార్థులకు, వ్యాపారస్తులకు, లాభం జరుగుతూ అని చిట్యాల అభివృద్ధి జరుగుతుంది అని అన్నారుఈకార్యక్రమం లో నగర కార్యదర్శి ముష్కె అజయ్, శేషి వర్ధన్, సాయి చరణ్,కార్తీక్ ,తడుతరులు పాల్గొనారు

## పెద్దపల్లిలో ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయం ప్రారంభించిన యాసర్ అరాఫత్



**పెద్దపల్లి,అక్టోబర్ 0 6(పిసిడబ్ల్యూన్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఉదయ్ నగర్ లో ఎంఐఎం పార్టీ జిల్లా కార్యాలయని ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇమ్రాన్ అలీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి యాకత్ పుర ఇన్చార్జి పార్టీ యూత్ ఐకాన్ యాసర్ అరాఫత్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కోసం అందరూ కష్టపడి మాజానికి మేలు చేయాలని కోరారు. యూత్ సమాజంలో ఎప్పటికీ ఒక అడుగు ముందుకు ఉండాలని కోరారు. .ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 10 నుండి 12 సీట్లు ఎంఐఎం ఆధ్వర్యంలో కైవాసం చేసుకోవడానికి సన్నాహా సమావేశంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎంఐఎం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది అని అన్నరు.ఈ కార్యక్రమంలో సలీం బేగ్ సనత్ నగర్ కార్పొరేటర్ హైదరాబాద్, సుభాన్ రెడిల్స్ కార్పొరేటర్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు ఉందని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు దోపిడీ చేసి ఏడు లక్షల కోట్ల రూపాయలు దిగమింగి మళ్లీ ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్నదని మాయమాటలు దొంగ మాటలు చెబుతూ టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేగండ్ర వెంకటరమణారెడ్డి , జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రజలలో తిరుగుతూ విష ప్రచారం చేయుచున్నారు. గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ పరిపాలించి కెసిఆర్ ఈ రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి వాటిని తుంగలో తొక్కి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని, దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని, ఇంటికో ఉద్యోగాన్ని ఇస్తానని, దళిత బందు అందరికి ఇస్తానని , రేషన్ కార్డులు ,రుణమాఫీ ఏకకాలంలో చేస్తానని ,మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తానని, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇస్తానని మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి పది సంవత్సరాలు ఈ హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చక ఈ ప్రజల సొమ్మును ఏడు లక్షల కోట్లను దిగమింగి అప్పును అప్పజెప్పి పోతే అట్టి అప్పులకు ప్రతి నెల వడ్డీ కడుతూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నా ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలన్నింటిలో ఐదు గ్యారంటీలను అమలు చేసిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి మన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నిర్విరామంగా రోజుకి 18 గంటలు కష్టపడి పని చేస్తూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తీరుస్తూ ప్రజల్లో ఉంటున్నటువంటి ఈ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలని రెండు సంవత్సరాలకు ప్రజలు గుర్తుకొచ్చి బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ బాకీ ఉన్నదని మాయ మాటలు చెబుతూ తిరుగుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, జిల్లా కార్యదర్శి చిలకల రాయకుమురు మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ ,బీసీ సెల్ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు చిలుముల రాజమౌళి ,బుర్ర మల్లేష్ ఆకుల ఆది రెడ్డి, ఆకుల రవి ,దొబేట రవి , క్యాతం మార్కండేయ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రయత్నాన్ని ఖండిస్తున్నాం



**రామడుగు అక్టోబర్ 0 6(పిసిడబ్ల్యూన్యూస్):** న్యాయవ్యవస్థలో అత్యున్నత పదవిని కలిగి ఉన్న సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి గవాయి పై ఒక న్యాయవాది దాడికి ప్రయత్నించటం దురదృష్టకరమని సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ అన్నారు. ఒక న్యాయవాదిగా ఉండి ప్రత్యక్షంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పూనుకొనటం అనాగరిక చర్యాని తెలిపారు. ఒక న్యాయవాదిగా ఉండి న్యాయవ్యవస్థను గౌరవించాల్సినటువంటి వ్యక్తి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై పాసవికంగా ప్రయత్నించటం హేయ మైనా చర్యాని అన్నారు. దానిని తాను తీవ్రంగా ఖండిస్తున్నాను అని తెలిపారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వ్యవస్థల పైన పార్లమెంట్ వ్యవస్థ పైన న్యాయవ్యవస్థలపై దాడిగా పరిగణించాలని కోరారు. దాని పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కఠినంగా శిక్షించాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై విధి నిర్వహణలో ఉండగా ఇలాంటి పాశవిక చర్యలు జరగడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కే ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందంటే దేశంలో పౌరుల పరిస్థితి ఏమిటని సామాజిక వేత యం శ్రీనివాస్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్న అజ్ఞాని అని న్యాయవ్యవస్థను గౌరవించాలని తెలిసి కూడా ఒక న్యాయవాదిగా చదువుకున్న నిరక్షరాసుడని దుర్మార్గం హేయమైన చర్యగా ఖండించారు. ఒక ప్రధాన న్యాయమూర్తి పై దాడికి ప్రయత్నించిన తీరు విస్మయానికి గురి చేసిందని తెలిపారు. సామాజికవేత్త ఏం శ్రీనివాస్ కుమార్ కె అంజయ్య కే సాగర్ కే కనకయ్య , వి రాజు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే విజయం

**తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్**

**అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో విసుగు చెందారు**

**ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండకడుదాం**

**ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్**



**రామడుగు అక్టోబర్ 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ ఎస్ సత్తా చాటాలని, ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు అందజేసి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు.సోమవారం కరీంనగర్ లోని ప్రైవేట్ హోటల్ లో చొప్పదండి నియోజకవర్గం రామడుగు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సుంకె రవిశంకర్ మాట్లాడుతూ రెండేళ్లకే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, దీనిని ఎన్నికల్లో చూపించేలా కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని కోరారు. రేవంత్ ప్రభుత్వం రైతులకు యూరియా ఇవ్వలేకపోయిందని విమర్శించిరు. రైతులు, మహిళా రైతులు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడుతున్నారని, కొన్నిచోట్ల చెప్పులు కూడా క్యూలో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలను నెరవేర్చలేక మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై నిందలు వేస్తూ రేవంత్ సర్కారు కాలం వెళ్లబుచ్చుతోందని, రేవంత్ సర్కారు డైవర్షన్ పాలిటిక్స్‌తో రాష్ట్రంలో పరిపాలన కుంటుపడిందని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు గొప్పగా అమలు చేసిన కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ప్రజ లు కోరుకుంటున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు.పార్టీని మరింత బలోపేతం చేసి, అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తెచ్చేలా నాయకులు, కార్యకర్తలు శ్రమించాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా 420 హామీ లను, ఆరు గ్యారెంటీలను అమలు చేయలేకపోయిందని విమర్శించారు. యూరియా కోసం రైతన్నలు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్లు పెంచుతామన్న హామీని గాలికొదిలేశారని దు య్యబట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం ఇప్పటికీ డ్రామాలాడుతోందని ధ్వజమెత్తారు.ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు.బిఆర్ఎస్ పార్టీ బిఫామ్ ఎవరికీ వచ్చిన క్రమశిక్షణ గల పార్టీగా అందరు బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## ఆమనిని ఘనంగాసన్మానించిన మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్



**రామడుగు. అక్టోబర్ 06(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి రామడుగు మండలంలోని కొరుటపల్లి గ్రామంలోని బంధారపు తిరుపతి భాగ్య గార్ల కూతురు మట్టిలో మాణిక్యం బంధారపు ఆమని గ్రూప్ 2 పరీక్ష రాసి 765 ర్యాంకుతో ఎంపీ ఓ ఉద్యోగం సాధించిన ఆమని నీ రామడుగు మండల మాజీ ఎంపీపీ కలిగేటి కవిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఇంతటితో ఆగకుండా మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆమని తల్లిదండ్రులను సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల విజయేందర్ మరియు దాసరి రత్నమాల అనిల్ హరీష్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి అనాగరిక చర్య

- **చీఫ్ జస్టిస్ మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**
- **దళిత - ప్రజా సంఘాల నేత కొరకొప్పు రామారావు**



**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్)** :దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నం చేయటాన్ని సోమవారం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం (టిపిటిఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు తెలిపారు.ఈ దాడి భారత రాజ్యాంగం మీద, భారత న్యాయ వ్యవస్థ మీద దాడిగా అభివర్ణించారు.సనాతన ధర్మం పేరుతో ఆరాచకాలు సృష్టించే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని, భారత న్యాయవ్యవస్థను కాపాడాలని కోరుతున్నాం మన్నారు. సనాతన ధర్మం పేరుతో భారత న్యాయ వ్యవస్థ మీద దాటికి ప్రయత్నం చేయటం విడ్డూరంగా ఉందని, భారత న్యాయ వ్యవస్థను గౌరవించని వాళ్ళు ఈ దేశ విడిచి వెళ్లిపోవాలని హెచ్చరించారు. న్యాయ వ్యవస్థ మీద దాడికి పాల్పడ్డ వారిపై జాతీయ భద్రత చట్టం క్రింద కేసు నమోదు చేయాలని, ప్రజా సంఘాలు, ప్రైవేట్ టీచర్స్ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు.న్యాయబద్ధమైన తీర్పులునిస్తూ, న్యాయవ్యవస్థ మీద ప్రజలకు బలమైన నమ్మకం కలిగించే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద సనాతన ధర్మం పేరుతో షూ విసరటానికి ప్రయత్నం చేసిన లాయర రాకేష్ కిషోర్ ను దేశద్రోహనేరం కింద కేసునమోదు చేసి, తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సనాతన హిందూ వాదుల నుండి భారత రాజ్యాంగాన్ని, భారత న్యాయ వ్యవస్థను కాపాడాలని, ఇటువంటి ఘటనలు మునుముందు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని దళిత, ప్రజా సంఘాల తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# 26 నుండి భారత్ గౌరవ్ రైలు యాత్ర

**సామాన్యులకు అందుబాటులో ధరలు**

**సౌత్ సెంట్రల్ జోన్ ఐఆర్‌సిటిసి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పివి వెంకటేష్**




**ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఈ నెల 26 నుండి నవంబర్ 4 వరకు తెలుగు ప్రజల కోసం ప్రత్యేక పర్యాటక రైలు (భారత్ గౌరవ్ రైలు) అందుబాటులో ఉందని, ఖమ్మం ప్రజలు వినియోగించుకోవాలని సౌత్ సెంట్రల్ జోన్ ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఆర్‌సిటిసి) టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పివి వెంకటేష్ పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో యాత్ర వివరాలు వెల్లడించారు. ఈ తీర్థయాత్రలో భాగంగా ద్వారకాదీష్ మందిరం, నాగేశ్వర జ్యోతిర్లింగ మందిరం, భేట్ ద్వారక, సోమనాథ్ జ్యోతిర్లింగ మందిరం, సబర్మతి ఆశ్రమం, సూర్యదేవాలయం, రాణికి వావ్, సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహం తదితర ప్రదేశాల సందర్శన ఉంటుందని తెలిపారు. సామాన్యులకు ధరలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఒక్కొక్కరికి స్లీపర్ 18,400, 3ఏసి 30,200, 2ఏసి 39,900 రూపాయల టికెట్ ధర ఉంటుందన్నారు. ఈ ప్యాకేజీలో మూడు పూటల భోజన వసతి, రవాణా సౌకర్యాలు, ప్రతి కోచ్‌లో ఐఆర్‌సిటిసి సిబ్బంది అందుబాటులో ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం 97013 60701, 92810 30711 నెంబర్లను సంప్రదించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో టూరిజం మోడివేటర్లు ప్రశాంత్, జయంత్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకుల అరెస్టు అప్రజాస్వామికం

- **సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య**
- **సిపిఎం నాయకులు రైతుల అరెస్టు నిరసిస్తూ నిరసన కార్యక్రమం**



**రామన్నపేట అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రీజినల్ రింగ్ రోడ్డు పేరుతో రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కునే పద్ధతి సరైంది కాదని భూ నిర్వాసితుల పక్షాన పోరాడుతున్న సిపిఎం నాయకులను రైతులను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. ట్రిబుల్ ఆర్ భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు సిపిఎం ధర్నాకు పిలుపునిచ్చిన సందర్భంగా రాత్రికి రాత్రి సిపిఎం నాయకులను రైతులను అరెస్టు నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్లో కార్యకర్తలతో తో సిపిఎం కార్యకర్తలు నిరసన తెలపడం జరిగింది. పెంటయ్య మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రోడ్డులో గతంలో చేసిన అలైన్మెంట్ కు విరుద్ధంగా నూతనంగా చేయడం అనేకమంది పేద రైతుల భూములు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దివిస్ లాంటి కార్పొరేటు బడా పెట్టుబడిదారులకు తలొగ్గి అమాయక రైతుల భూములు బలి చేయవద్దని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, మేడి గణేష, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండాల నరేష్, మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖా కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, కునూరు మల్లేష్, గుండాల ప్రసాద్, బావండ్లపల్లి సత్యం,గుణగంటి మల్లేశం, నాగటి లక్ష్మణ్, తాడూరి కృష్ణ, గుండాల బిక్షం, గుండాల నరేష్, కొమ్ము నాగరాజు, కొమ్ము నరేష్ పాల్గొన్నారు.

# హెచ్‌ఎండిఏ కార్యాలయానికి తరలిన భూ నిర్వాసితులు

**ట్రిపుల్ ఆర్‌ఆర్‌ఆర్ అలాన్మెంట్ మార్చే వరకు పోరాడుతాం**

**సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు శ్రీను నాయక్**



**షాద్ నగర్,అక్టోబర్ 6 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ హెచ్ఎండిఏ కార్యాలయా ముట్టడికి షాద్నగర్ నుంచి భూ నిర్వాసితులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీను నాయక్ మాట్లాడుతూ..... ట్రిబుల్ ఆర్ రోడ్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ షాద్నగర్ నియోజకవర్గం కేంద్రం నుంచి కేశంపేట్ మండలం గ్రామస్తులు 9 రేకుల నిడద వెళ్లి ఫరూక్నగర్ మండలంలోని భీమారం అయ్యవారిపల్లి ఉప్పరిగడ్డ తండా కొందుర్గు మండలంలోని తంగేళ్లపల్లి చెరుకుపల్లి తుమ్మలపల్లి ట్రిబుల్ ఆర్ బాధిత రైతు కుటుంబాలు ధర్నాకు తరలి వెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ ఈ మధ్యకాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలైన్మెంట్ను ప్రకటిస్తూ అట్లాగే రూట్ మ్యాప్ ఇస్తూ సర్వే నెంబర్లతో సహా ఇవ్వటం వలన ఆ సర్వే నెంబర్ లో ఉన్నటువంటి రైతులు అనేక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతూ అనేక రూపాలలో నిరసన వ్యక్తం చేయాలని ముఖ్యంగా ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మ్యాపు లో ఉన్నటువంటి భూముల పట్టాదారులు మొత్తం పేద రైతాంగం ఒక్కొక్కరికి రెండు ఎకరాలు మూడు ఎకరాలు ఉన్నటువంటి పేదలు మాత్రమే ఉన్నారు ఇట్టి పేద రైతులు అట్టి భూములపై వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఇట్టే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ ఒకచోట ఒకరకంగా ఇంకోచోట ఇంకోరకంగా ప్రకటిస్తూ ఇది కేవలం ఎక్కడ ప్రకటించిన అట్టి భూముల రైతులు పేద రైతులు ఉన్నారు ఇది కేవలం పెట్టుబడుదారుల ప్రయోజనం కోసమే ఈ ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ను చేస్తున్నారని ఇది పేద రైతుల కోసం కాదని ఇది పేదరిక రైతుల కోసం కాదని అందుకనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి నిత్యం వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నటువంటి మా పేద రైతుల పొట్ట కొట్టొద్దని రైతులు తీవ్రమైనటువంటి ఆందోళన గురవుతున్నారు. దీని వలన పేద రైతులు మా భూములు పోవడం వల్ల మేము జీవించేది ఎట్లా బ్రతికేది ఎట్లా అని మనం ఏదైనా గురవి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అందుకని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆలోచించి పేద రైతులకు భూములు జోలికి రావద్దని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పేదల పొట్ట కొట్టొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా 90% రైతులకు చిన్న సన్నకారు రైతులు ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్లో తమ భూములను కోల్పోతున్నారన్నారు కాబట్టి పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో రైతులను సమీకరించుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు రైతులకు న్యాయం జరిగే వరకూ ఈ పోరాటం కొనసా గుతుందని రైతుల పక్షాన పోరాడి సాధించేవరకు ఈ పోరాటాన్ని వదిలే ప్రసక్తి లేదని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు రైతులు చంద్రకాంత్ రమేష్ బోజియా హరీష్ నరేష్ సుదర్శన్ రెడ్డి యాదయ్య భీమయ్య మల్లయ్య సత్తయ్య యాదమ్మ. విజయ అనంతమ్మ మణెమ్మ లక్ష్మమ్మ కుమార్ శోభ మంజుల శివరాములు తదితరులు పాల్గొన్నారు.